RNI TELTEL 2024/90138

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




| హైదరాబాద్ । మేడ్చల్ । రంగారెడ్డి । మహబూబాద్ । కరీంనగర్ । అదిలాబాద్ । మెదక్ । వరంగల్ । ఖమ్మం । నిజామాబాద్ । నల్లగొండ । భద్రాద్రి కొత్తగూడెం | ప్రధాన సంపాదకులు : కురిమిళ్ల చంద్రశేఖర్ గౌడ్ | ఆదివారం 07- జూన్ - 2026 | సంపుటి : 05 | సంచిక : 0 78 | పేజీలు : 8 | వెల - 5 / |
|---|---|---|---|---|---|---|
| CIRCULATED IN HYDERABAD \| MEDCHAL MALKAJGIRI \| RANGAREDDY \|KHAMMAM \| KARIMNAGAR \| MAHABOOBNAGAR \| YADADRI BHUVANAGIRI \| NALGONDA \| NIZAMABAD \| WARANGAL \| MAHABUBABAD \| MEDAK \| ADILABAD \| RANGAREDDY | CHIEF EDITOR: KURIMILLA CHANDRA SHEKAR GOUD | Sunday 07- 06 - 2026 | VALLUM - 05 | ISSUE 0 78 | PAGES - 8 | RS 5 / |

## రాజ్యసభకు లింగమనేని నామినేషన్

**కూటమి ఎమ్మెల్యేలు మద్దతుగా హాజరు**

**స్వగ్రామంలో రమేశ్‌కు మద్దతుగా సంబరాలు**



## సహారా ఎడారిలో మృత్యు ఘోష

### నీళ్లు లేక 49మంది మృత్యువాత

## అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

**ఎవరెంత ఏడ్చినా.. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మిస్తాం**

**వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం**

**వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి**

**కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది**

**ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాలేశ్వరం అంటూ ప్రచారం**

**ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం**

**అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు**

**కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్**

రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు.



**టీఎంసీకి రాజీనామా చేసిన రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అజ్మల్ సిద్ధిఖీ - అభిషేక్ బెనర్జీ నియంతృత్వ వైఖరే కారణమని తీవ్ర ఆరోపణలు**

**ఒక్క అభిషేక్ వల్లే పార్టీ కుప్పకూలుతోందని సంచలన వ్యాఖ్యలు - ఇటీవలి ఎన్నికల ఓటమి తర్వాత టీఎంసీలో పెరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు**

## మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ..

పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం సంక్షోభంలో చిక్కుకున్న తృణమూల్ కాంగ్రెస్‌కు (టీఎంసీ) మరో భారీ షాక్ తగిలింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నాయకత్వ శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ అజ్మల్ సిద్ధిఖీ శనివారం పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని పదవులకు రాజీనామా చేశారు. ఇటీవలే హజ్ యాత్ర ముగించుకుని వచ్చిన సిద్ధిఖీ, తన రాజీనామా లేఖను టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి పంపారు. పార్టీలో ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడిందని, నిబద్ధత గల కార్యకర్తలను విస్మరిస్తున్నారని ఆయన ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.



## మిత్రదేశంపైనే గూఢచర్యం..



**ఇజ్రాయెల్ గూఢచర్యంపై పెంటగాన్ అనుమానాలు**

**ఉన్నతాధికారులపై నిఘా పెట్టే అవకాశం ఉందని హెచ్చరిక**

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

**ఇదే తమ మొదటి డిమాండ్..కొనసాగిస్తాం కూడా**

**ప్రవేశ పరీక్షల అవతవకలకు బాధ్య వహించాల్సిందే**

**కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే డిమాండ్**

**జంతర్ మంతర్ వద్ద ధర్నా...ధర్నాలో పాల్గొన్న పర్యావరణవేత్త వాంగ్‌చుక్**



## కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు

### పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్



**కోటి చెరువు శిఖం భూమిని పవన్ కబ్జా చేశారన్న కవిత**

**తెలంగాణ ప్రభుత్వానికి భూమిని అప్పగించాలని డిమాండ్**

**తెలంగాణ కచ్చితంగా తమ జాగీరేనని వ్యాఖ్య**

తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా చేశారంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. పవన్ గనుక ఆ భూమిని ఆక్రమించలేదని చెబితే, వెంటనే ఆ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించి, అక్కడి నిర్మాణాలను, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ రికార్డుల ప్రకారం ఆ 10 ఎకరాల భూమి పూర్తిగా 'శిఖం' (ప్రభుత్వ) భూమి అని కవిత స్పష్టం చేశారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం 3 ఎకరాలను మాత్రమే శిఖం భూమిగా చూపి, మిగిలిన 7 ఎకరాలను 'మాగాణి' (ప్రైవేట్) భూమిగా మార్చేశారని.. ఇది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనే అని ఆమె ఎండగట్టారు. ఇటీవల పవన్ చేసిన "తెలంగాణ మీ అబ్బ సొత్తా.. మీ జాగీరా?" అనే

**రూ. 4.77 కోట్ల అభివృద్ధి పనులకు వెనిగండ్ల రాము శంకుస్థాపన**

**ప్రజలకు సురక్షితమై త్రాగునీరు అందించడమే తమ ధ్యేయమని వ్యాఖ్య**

**గతంలో నిర్లక్ష్యానికి గురైన పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని వెల్లడి**

## గుడివాడ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం



కృష్ణా జిల్లా గుడివాడ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. పట్టణ అభివృద్ధిపై వస్తున్న విమర్శలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దీటుగా స్పందించారు.

## అసలు నువ్వెవరు?

### ప్రకాశ్ రాజ్‌పై జనసేన నేత తీవ్ర ఆగ్రహం

**షూటింగ్‌లకు ప్రకాశ్ రాజ్ ఎప్పుడైనా సమయానికి వచ్చారా అని నిలదీత**

**దేశానికి, తెలంగాణకు ఆయన చేసిన సేవ ఏంటని ఎద్దేవా**

**గద్దర్ విషయంలో పవన్ కల్యాణ్‌ను విమర్శించే హక్కు లేదని వ్యాఖ్య**



నటుడు ప్రకాశ్ రాజ్‌పై తెలంగాణ జనసేన నాయకుడు సాగర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన పార్టీ, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గురించి

## కర్ణాటకలో అర్ధరాత్రి హైడ్రామా..

**కర్ణాటక కాంగ్రెస్‌లో చల్లారిన అసంతృప్తి సెగ**

**మంత్రి పదవికి రాజీనామాపై వెనక్కి తగ్గిన రామలింగారెడ్డి**

**డీకే శివకుమార్ జోక్యంతో గంటల్లోనే సంక్షోభానికి తెర**

**అర్ధరాత్రి హోటల్‌లో సుదీర్ఘ మంతనాలతో పరిష్కారం**

**మరో సీనియర్ మంత్రి మునియప్ప సైతం అసమ్మతి గళం వినిపిస్తున్న వైనం**



సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక

ఆదివారం 07 - 06 -2026

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

నీట్ తదితర ప్రవేశ పరీక్షలు, రిక్రూట్మెంట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను పరిష్కరించేందుకు ప్రస్తుత విద్యా వ్యవస్థను సంస్కరించాలని కాక్రోజ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ శనివారంనాడు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ నిరసనలకు నాయకత్వం వహించగా, ప్రముఖ విద్యావేత్త, యాక్టివిస్ట్ సోనమ్ వాంగ్‌చుక్, పార్టీ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది సుదీర్ఘ పోరాటమని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ ఆరంభం మాత్రమేనని సీజేపీ స్పష్టం చేసింది. సీజేపీ మద్దతుదారులను ఉద్దేశించి అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంత వరకూ నిరసనలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇంకెంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేంత వరకూ అధికారులు వేచిచూస్తారని నిలదీశారు. తమ డిమాండ్లు నెరవేరేంత వరకూ ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. నిరసనలకు దిగితే జైలులో పెడతారేమోనని తన తల్లి భయపడినట్టు దీప్కే చెప్పారు. 'తమ పిల్లలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పితే ఏమవుతుందోనన్న భయం ఈ దేశంలోని ప్రతి తల్లికి ఉంది. ఈ ప్రభుత్వానికి భయపడి ఎంతకాలం బతకాలని ఆయన ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని నెలరోజుల నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని, దీనికి బదులు ఇతర అంశాలపై వాళ్లు దృష్టి పెట్టారని అన్నారు. సీజేపీ అకౌంట్లు హ్యాక్ చేయడం, పోస్టులు డిలీట్ చేయడం చేస్తున్నారని చెప్పారు. పోస్టులను డిలీట్ చేయవచ్చు కానీ, తమను ఏమార్చలేరని అన్నారు. పేపర్ లీకేజ్, విద్యావ్యవస్థలో లోపాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల పేర్లను ఆయన చదివి వినిపించారు. విద్యార్థుల మృతికి సీజేపీ సంతాపం ప్రకటించింది. జంతర్‌మంతర్ నిరసనల్లో పాల్గొనేందుకు ఆయన అమెరికాలోని బోస్టన్ నుంచి ఢిల్లీకి వచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను చేతో పట్టుకుని కనిపించారు. జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ విద్యాశాఖ మంత్రిగా ఆయన ఉండాలని కోరారు. అయితే తనకు రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆలోచన లేదని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. యువకులు ఈ బాధ్యత చేపట్టాలన్నారు. రాజకీయవేత్తలు, ప్రభుత్వ అధికారుల పిల్లలు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదవాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. సీజేపీ నిరసనలను ప్రభుత్వం అనుమతించడాన్ని ఆయన స్వాగతించారు. నిరసన తెలపడం తనకు ఇష్టం లేకున్నా న్యాయం కోసమే ఆ పని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థలో మార్పు జరగాలని అన్నారు. కాగా, తదుపరి నిరసన ప్రదర్శనను జూన్ 23న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించే ఆలోచనలో సీజేపీ ఉంది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది యువత పాల్గొని కాక్రోజ్ జనతాపార్టీకి మద్దతుగా నిలిచారు.

# అసలు నువ్వెవరు?

మాట్లాడే హక్కు ప్రకాశ్ రాజ్‌కు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా సాగర్ ఘాటైన విమర్శలు చేశారు."జనసేన ఒంటరిగా పోటీ చేస్తుందో, పొత్తుతో వస్తుందో ఆయనకెందుకు? అసలు ప్రకాశ్ రాజ్ ఎవరు? మేమెందుకు ఆయనకు సమాధానం చెప్పాలి?" అని సాగర్ సూటిగా నిలదీశారు. ప్రశాంతంగా ఉన్నవారిని కెలకడం ప్రకాశ్ రాజ్‌కు అలవాటని ఆరోపించారు.గద్దర్ అంశంపై మాట్లాడుతూ, "గద్దర్‌ను ఎవరు ఉపయోగించుకున్నారు? పవన్ కల్యాణ్ జేబు నుంచి నేరుగా డబ్బులు తీసుకునేంత చనువు తనకు ఉందని స్వయంగా గద్దరే చెప్పారు" అని ఆయన గుర్తుచేశారు. ప్రకాశ్ రాజ్ వృత్తిపరమైన ప్రవర్తనను కూడా సాగర్ ప్రశ్నించారు. "అసలు ఆయన ఎప్పుడైనా షూటింగ్‌కు సమయానికి వచ్చారా? మీరు ఎంత సహృదయులో మీ చిత్ర పరిశ్రమ వారిని అడిగితే తెలుస్తుంది" అంటూ ఎద్దేవా చేశారు. ఈ దేశానికి, ప్రత్యేకించి తెలంగాణకు ప్రకాశ్ రాజ్ చేసిన తోడ్పాటు ఏమిటని సాగర్ ప్రశ్నించారు. "తెలంగాణ సాయుధ పోరాటం, రజాకార్ ఉద్యమంలో పాల్గొని కుటుంబాలను పోగొట్టుకుంది ప్రకాశ్ రాజా?" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "అసలు నువ్వెవరు ప్రకాశ్ రాజ్?" అని సూటిగా ప్రశ్నించిన ఆయన, తెలంగాణకు ప్రకాశ్ రాజ్ చేసిన సేవ ఏంటని నిలదీశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజకీయ వ్యవహారాల్లో తలదూర్చడం ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు.

# అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు.. సదుపాయాలు ఉంటేనే అంతర్జాతీయ స్థాయి నగరం అవుతుందని తెలిపారు. 'కారు' పూర్తిగా చెడిపోయి కార్ఖానాలో ఉంది. ఎన్ని మరమ్మతులు చేసినా.. చెడిపోయిన ఆ కారు ఇక పనికిరాదు. కేసీఆర్ కుర్చీ వేసుకొని కూర్చొని.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మిస్తానని చెప్పారు. కానీ.. గెలిచిన తర్వాత పట్టించుకోలేదు. మేం అభివృద్ధి చేస్తుంటే.. అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని బీఆర్ఎస్ చెబుతోంది. కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ వద్దని.. ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 500 కంపెనీలు తీసుకురావాలని యత్నిస్తున్నాం. బీఆర్ఎస్ నేతలు దశాబ్దంలోనే శతాబ్దానికి సరిపడా విధ్వంసం చేశారు. తెలంగాణలో పండిన ధాన్యాన్ని కొనలేని మోదీ గద్దె దిగాలి. రాహుల్ గాంధీని ప్రధాని చేసి.. మొత్తం ధాన్యాన్ని కేంద్రంతో కొనిపిస్తా. పాలమూరు- రంగారెడ్డికి జాతీయ హోదా తెస్తా. మెట్రో విస్తరణకు, ఆర్ఆర్ఆర్‌కు వెంటనే నిధులు తీసుకొస్తా అని సీఎం అన్నారు.

# మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ...

ఎంతో సుదీర్ఘంగా ఆలోచించిన తర్వాతే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాజీనామా అనంతరం సిద్ధిఖీ మాట్లాడుతూ అభిషేక్ బెనర్జీపై సంచలన ఆరోపణలు చేశారు. "ప్రస్తుతం పార్టీ కుప్పకూలుతోందంటే దానికి అభిషేక్ బెనర్జీయే ప్రధాన కారణం. ఆయన నియంతృత్వ ధోరణి, అధికార కేంద్రీకరణ వల్ల నిజాయతీ గల కార్యకర్తలకు అన్యాయం జరుగుతోంది. వారి అభిప్రాయాలకు పార్టీలో విలువ లేకుండా పోయింది" అని విమర్శించారు. పాత కేసులు, ఇతర ఒత్తిళ్ల కారణంగా పార్టీలో కొనసాగలేని పరిస్థితులు నెలకొన్నాయని, రాజీనామా తర్వాత ప్రస్తుతం తాను ఎంతో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ చేతిలో టీఎంసీ పరాజయం పాలైన నేపథ్యంలో, పార్టీలో అంతర్గత విభేదాలు, అసమ్మతి స్వరాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఈ తరుణంలో మైనారిటీ విభాగంలో కీలక నేతగా ఉన్న సిద్ధిఖీ రాజీనామా చేయడం పార్టీకి మరింత నష్టం కలిగించే పరిణామంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## చేప ప్రసాదం పంపిణీ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ జిల్లా బ్యూరో జూన్ 06 సూర్య న్యూస్ :-** మృగశిర కార్తె సందర్భంగా చేప ప్రసాదం స్వీకరించేందుకు దేశ నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ప్రభుత్వం తరఫున చేసే ఏర్పాట్లను పకడ్బందీగా ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి వారు ఏర్పాట్లు పరిశీలన. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 8 వ తేదీ మృగశిర కార్తె సందర్భంగా అస్తమా వ్యాధిగ్రస్తులకు వేసే చేప ప్రసాదం పంపిణీ పై నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లను సహచర మంత్రులు వాకిటి శ్రీహరి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి లతో కలసి అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ కి సంబంధించిన కౌంటర్లు, భారీకేడ్ లను పరిశీలించి క్యూలైన్లో వచ్చే భక్తులకు వేసవి దృష్ట్యా ఫ్యాన్లు కూలర్లు ఏర్పాటు చేయాలని ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చేప ప్రసాదం పంపిణీ ఈసారి 8 వ తేదీ రాత్రి 9 గంటలకు ప్రారంభం అవుతుండడంతో కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల విషయంలో విధుల విషయంలో ఎవరు ఆలస్వతంగా ఉండవద్దని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నాణ్యమైన కొర్రమీనుచేప పిల్లలు లక్షా నలుబై వేలు వరకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, అడిషనల్ సి పి తస్వీర్ ఇగ్బాల్ తో కలిసి చేపట్టిన ఏర్పాట్లను త్రాగునీరు నిరంతర విద్యుత్ , స్టేజ్ ఏర్పాట్లు, క్యూలైన్లు భారీ కేటింగ్ విధానం, విఐపి క్యూలైన్లు ను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బి.సంతోష్, గోషామహల్ డిప్యూటీ కమిషనర్ ఉషా ప్రకాష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, ఆర్డిఓ రామకృష్ణ, జిహెచ్ఎంసి, రెవెన్యూ, విద్యుత్, మత్స్య శాఖ, పోలీస్, ఆర్ అండ్ బి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధ్యక్షతన సమగ్ర సమీక్ష



**హైదరాబాద్ జిల్లా బ్యూరో జూన్ 06 సూర్య న్యూస్ :-** బేగంపేటలోని మెట్రో రైల్ భవన్‌లో హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధ్యక్షతన, జాతీయ రహదారి-44 (జాఃర-44), రాష్ట్ర రహదారి-01 (రాఃర-01) పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పాల్గొన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ కార్యకలాపాల పురోగతిని సమీక్షించడానికి భూసేకరణ అధికారులు, ఎస్టేట్ అధికారులు , ఇతర సంబంధిత అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మెట్రోపాలిటన్ కమిషనర్ భూసేకరణకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్ర చర్చ జరిపారు. పరిహారం చెల్లింపు , ప్రభావిత భూ యజమానులు, వాటాదారుల కై తీసుకుంటున్న చర్యలు వంటివి ఉన్నాయి. ప్రాజెక్ట్ వల్ల ప్రభావితమైన వ్యక్తులకు పునరావాసం అలాగే పునఃస్థాపన ఆర్అండ్ ఆర్ ప్యాకేజీల గురించి కూడా వివరంగా సమీక్షించారు. ప్రాజెక్టుల సకాలంలో అమలుకు వీలుగా, ప్రకటనలు జారీ చేయడం, పనుల ప్రక్రియను వేగవంతం చేయాలని మెట్రోపాలిటన్ కమిషనర్ జిల్లా రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. వాటాదారులందరి మధ్య నిరంతర పర్యవేక్షణ అలాగే సమన్వయం అవసరమని తెలిపారు. భూసేకరణ కార్యకలాపాల పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. నిర్ణీత గడువులను కచ్చితంగా పాటించాలని, భూసేకరణ ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా రెవెన్యూ అధికారులకు సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి నారాయణ, భూసేకరణ అధికారులు అపర్ణ, అర్చన, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ పరిరక్షణ) రవి, సికింద్రాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిరాం, హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 9న హైదరాబాద్‌లో మైనారిటీ యువత కోసం మెగా జాబ్ మేళా :

### మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

**హైదరాబాద్ జిల్లా బ్యూరో జూన్ 06 సూర్య న్యూస్ :-** తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జూన్ 9, 2026న నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ జాబ్ మేళాను మైనారిటీస్ వెల్ఫేర్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, గవర్నమెంట్ రిలేషన్స్ శాఖ మంత్రి జనాబ్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రారంభించనున్నారు. ఈ నియామక కార్యక్రమంలో ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, కస్టమర్ సర్వీసెస్ తదితర రంగాలకు చెందిన 40 నుండి 50 ప్రముఖ సంస్థలు పాల్గొననున్నాయి. మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మొహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళా ఉద్యోగార్థులను ప్రముఖ కంపెనీలతో అనుసంధానం చేసే ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మొహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్, మైనారిటీ సంక్షేమ శాఖ సీనియర్ అధికారులు, పాల్గొనే సంస్థల ప్రతినిధులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.జూన్ 9న హైదరాబాద్‌లో మైనారిటీ యువత కోసం మెగా జాబ్ మేళా : మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

# మిత్రదేశంపైనే గూఢచర్యం..

అమెరికా రక్షణ శాఖ నిఘా సంస్థ (డీఐఏ) ఇటీవల అంతర్గతంగా ఒక హెచ్చరిక నోటీసును జారీ చేసింది. ఇజ్రాయెల్ తమ దేశ ఉన్నతాధికారులపై నిఘా వేసిందన్నది దాని సారాంశం. పశ్చిమాసియా వివాదాలపై అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం తీసుకునే అంతర్గత నిర్ణయాలను దొంగిలించడానికి ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందని పెంటగాన్ అనుమానిస్తోంది. ఎన్‌బీసీ న్యూస్ ఈ షాకింగ్ నిజాలను బయటపెట్టింది. ఈ తాజా నివేదిక నేపథ్యంలో ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లే యూఎస్ అధికారులకు నిబంధనలను కఠినతరం చేశారు. ఉన్నత స్థాయి చర్చల కోసం వెళ్లేవాళ్లు సాధారణ ఫోన్లకు బదులుగా 'బర్నర్ ఫోన్లు', తాత్కాలిక కంప్యూటర్లను మాత్రమే వాడనున్నారు. హోటల్ గదుల్లో ఎలాంటి సున్నితమైన విషయాలను మాట్లాడొద్దని సూచించారు. ఇజ్రాయెల్ నిఘా సంస్థలు సమాచారాన్ని సేకరించడంలో చాలా దూకుడుగా వ్యవహరిస్తాయని ఇప్పటికే పేరుంది. అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఇరాన్ యుద్ధంపై వస్తున్న విభేదాలే ఈ తాజా వివాదానికి కారణం. ఇటీవల ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ తర్వాత ట్రంప్ దౌత్యపరమైన చర్చలు జరుపుతున్నారు. కానీ ఇరాన్‌పై మళ్లీ సైనిక దాడులు చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పట్టుబడుతున్నారు. ఇటీవల వీరిద్దరి మధ్య జరిగిన ఓ ఫోన్ సంభాషణలో ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, నెతన్యాహును పిచ్చివాడు అని సంబోధించారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ గూఢచర్య ఆరోపణలను వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం తోసిపుచ్చింది. తమపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని వివరించింది. ఇజ్రాయెల్ ఎప్పుడూ అమెరికా ప్రభుత్వ అధికారులపై నిఘా పెట్టదని, తమ శత్రువులపై మాత్రమే నిఘా ఉంచుతుందని పేర్కొంది.

# రాజ్యసభకు లింగమనేని నామినేషన్

రాజ్యసభ అభ్యర్థిగా జనసేన తరఫున లింగమనేని రమేష్ అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేశారు. రమేష్ నామినేషన్ పై ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు తెదేపా ఎమ్మెల్యేలు, ఒక భాజపా ఎమ్మెల్యే సంతకాలు చేశారు. రమేష్ వెంట మద్దతుగా కూటమి ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్ నాయకర్, వంశీకృష్ణ శ్రీనివాస్, దేవ వరప్రసాద్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, కాగిత కృష్ణ ప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, ఎన్ ఈశ్వర రావు (బీజేపీ) వెళ్లారు. జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ నామినేషన్ దాఖలు చేశారు. రమేశ్ నామినేషన్‌ను 10 మంది కూటమి ఎమ్మెల్యేలు ప్రతిపాదించారు. రమేష్ నామినేషన్‌పై ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఒక బీజేపీ ఎమ్మెల్యే సంతకాలు చేశారు. లింగమనేని వెంట మద్దతుగా కూటమి ఎమ్మెల్యేలు వెళ్లారు. జనసేన అభ్యర్థిగా రాజ్యసభకు నామినేషన్ వేసినట్లు రమేశ్ తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరిచిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లింగమనేని రమేశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నిక అయ్యాక అందరితో మరోసారి మాట్లాడుతానని రమేశ్ వెల్లడించారు. ఇదిలావుంటే లింగమనేని రమేశ్ రాజ్యసభకు ఎంపికవడంపై స్వగ్రామం మొవ్వ మండలం పెద్ద ముత్తేవిలో సంబరాలు అంబరాన్నంటాయి. రమేశ్.. గ్రామస్థాయి నుంచి రాజ్యసభ వరకు ఎదిగారని గ్రామస్థులు తెలిపారు. పెదముత్తేవి శ్రీలక్ష్మీపతి స్వామి ఆలయంలో రమేశ్ విజయానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టుదలతో చిన్న వ్యాపారాల నుంచి రమేశ్ ఎదిగారని హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామలింగేశ్వరరావు అన్నారు. రమేశ్‌కు ఇంకా ఉన్నత పదవులు రావాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

# సహారా ఎడారిలో మృత్యు ఘోష

:పశ్చిమాఫ్రికాలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. సహారా ఎడారిలో తాగేందుకు నీరు దొరక్క దాహంతో 49 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు ఆగిపోవడంతో వీరంతా కొన్ని రోజుల పాటు ఎడారిలో నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. నైజర్ దేశంలో ఈ దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నైజర్‌కు చెందిన కొంతమంది తమ బంధువులతో పండుగ చేసుకునేకుందుకు పక్కనే ఉన్న మాలి దేశానికి ట్రక్కులో బయల్దేరారు. ఆ వేడుక ముగించుకొని తిరిగివస్తుండగా.. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు అసమాకా అనే సరిహద్దు ప్రాంతానికి 80 కిలోమీటర్ల దూరంలో ఆగిపోయింది. అయితే, ఈ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండటంతో సాయం చేసేవారు దొరకలేదు. డ్రైవర్‌తో పాటు అందులోని ప్రయాణికులు ట్రక్కును మరమ్మతు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. దీంతో వారంతా కొన్ని రోజుల పాటు ఎడారిలోనే ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారి వద్ద ఉన్న నీటి నిల్వలు నిండుకున్నాయి. ఎడారిలో నీటి జాడ లేకపోవడంతో వారు దాహంతో అల్లాడిపోయారు.చివరకు ఇద్దరు వ్యక్తులు దాదాపు 50 కిలోమీటర్లకు పైగా కాలినడకన వెళ్లి నీరు తాగి అక్కడినుంచి అసమాకా పట్టణానికి చేరుకున్నారు. అక్కడ అధికారులను కలిసి విషయం చెప్పారు. అప్రమత్తమైన అధికారులు ఘటనా స్థలానికి చేరుకోగా.. హృదయ విదారక దృశ్యాలు కన్పించాయి. ట్రక్కు చుట్టూ డజన్ల కొద్దీ మృతదేహాలు కన్పించాయని అధికారులు తెలిపారు. విపరీతమైన వేడి, ఉక్కపోత, నీరు లేక 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. అయితే, ట్రక్కు ఆగిపోవడానికి కారణమేంటీ, వీరు ఎడారిలో ఎన్ని రోజులు చిక్కుకుపోయారన్న దానిపై స్పష్టత లేదు. సాధారణంగా ఈ ఎడారి జోన్ మీదుగా పౌరులు రాకపోకలు సాగించడం చాలా అరుదని స్థానిక అధికారులు వెల్లడించారు. ఎక్కువ ఆఫ్రికా దేశాల నుంచి యూరప్‌కు వలసవెళ్లేవారు ఈ మార్గాన్ని ఆశ్రయిస్తారని తెలిపారు. గతంలోనూ అనేక మంది ఇసుక వేడి, దాహం, ఆకలితో ఈ మార్గంలో ప్రాణాలు విడిచినట్లు గుర్తుచేసుకున్నారు.

# మద్యనిషేధ హామీని గాలి కొదిలేసిన జగన్

డీఎస్సీ నిర్వహణపై ఆధారాలతో సహా జగన్ అండ్ కోకు కౌంటర్ ఇచ్చామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్‌తో గొడ్డలి పార్టీ నేతలు డిఫెన్సులో పడ్డారని చెప్పుకొచ్చారు. దుష్ప్రచారం చేయడం, ఫేక్ రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీ విధానం, సిద్ధాంతమని విమర్శించారు. అధికారంలో ఉన్నామని... సహనం, ఓపిక అవసరమని.. కానీ గొడ్డలి పార్టీ ఆగడాలు శ్రుతిమించితే వదిలిపెట్టమని హెచ్చరించారు. మంచి ఆలోచనలు చేసే వాళ్లకు మంచి వాళ్లే సహాయపడతారని అన్నారు. చెడు ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ గొడ్డలి బ్యాచ్ జమ అవుతుందని ఎద్దేవా చేశారు. ఇకపై టీడీపీకి ఓటమి లేదని, రాదని తెలిపారు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలతో మంచిగా ఉంటున్నామని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నామని.. సంక్షేమ పథకాలు - అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చామని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఆత్మవిమర్శ చేసుకుంటున్నామని.. అందుకే టీడీపీకి ఓటమి రాదని పేర్కొన్నారు. పార్టీ పదవులు మొదలుకుని టికెట్ల కేటాయింపుల వరకు నిరంతరం సర్వేలు చేయిస్తున్నామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లని వదిలించుకుంటానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఏం ప్రచారం చేశారో... అవన్నీ తమ ప్రభుత్వం చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని గడప గడపకు వెళ్లి చెప్పాలని దిశానిర్దేశర చేశారు. ఆనాడు చెప్పిన వాటిని ఈనాడు నెరవేరుస్తున్నామనే విషయాన్ని ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. మంగళగిరిలో టీడీపీ గెలిచి చాలా కాలమైందని... 2019 ఎన్నికల్లో నారా లోకేశ్ పోటీ చేసినా ఓడిపోయారని ప్రస్తావించారు. ఆ తర్వాత పట్టుపట్టి పనిచేశారని.. 2024లో అద్భుత విజయం సాధించారని ప్రశంసించారు. గెలిచిన తర్వాత కూడా మంగళగిరిలో లోకేశ్ చక్కగా పని చేస్తున్నారని.. ఇప్పుడు మంగళగిరి టీడీపీకి కంచుకోటగా మారిందని చెప్పుకొచ్చారు. యుద్ధాన్ని గెలిపించే బాధ్యత తనదని... తనతో పాటు అలుపెరగకుండా యుద్ధం చేసే బాధ్యత టీడీపీ శ్రేణులదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కేంద్రంలోనూ గతానికి మించి ఓట్లు రావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ పరంగా చేయాల్సిందంతా చేస్తామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అన్నిరకాలుగా అండగా ఉంటామని... ప్రభుత్వం చేసే అభివృద్ధిని అందిపుచ్చుకునేలా కార్యకర్తలు ఆలోచించాలని అన్నారు. భవిష్యత్తు రాజకీయాలకు కూటమితోనే వెళ్తున్నామని.. వెళ్తామని స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ముందు బీజేపీతో పొత్తులో ఉన్నా కూడా ఓట్లు చీలకూడదనే.. టీడీపీతో కలుస్తానని పవన్ కల్యాణ్ చెప్పారని అన్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో కూటమిగా వెళ్లడంతోనే 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిచామని ప్రస్తావించారు. పార్టీ అగ్రనేతలు మొదలుకుని... కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ బ్రాడ్ మైండ్‌తో ఆలోచించాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చ

# కర్ణాటకలో అర్ధరాత్రి హైడ్రామా..

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ తర్వాత చెలరేగిన అసమ్మతి సెగలు తాత్కాలికంగా చల్లారాయి. శాఖల కేటాయింపుపై తీవ్ర అసంతృప్తితో తన మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన సీనియర్ నేత రామలింగారెడ్డి, కొన్ని గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్వయంగా రంగంలోకి దిగి, ఆయనతో జరిపిన సుదీర్ఘ చర్చలు ఫలించడంతో ఈ సంక్షోభానికి తెరపడింది.

**అర్ధరాత్రి హోటల్‌లో హైడ్రామా** శుక్రవారం రాత్రి రాజీనామా ప్రకటనతో కలకలం రేపిన రామలింగారెడ్డిని బుజ్జగించేందుకు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. జయనగర్‌లోని ఒక ప్రైవేట్ హోటల్‌లో అర్ధరాత్రి దాటాక రామలింగారెడ్డితో ఆయన భేటీ అయ్యారు. పార్టీకి చెందిన మరికొందరు సీనియర్ నేతల సమక్షంలో జరిగిన ఈ మంతనాల తర్వాత వివాదం సద్దుమణిగినట్లు డీకే శివకుమార్ ప్రకటించారు. "శాఖల కేటాయింపునకు సంబంధించి తలెత్తిన కొన్ని సమస్యలపై కూర్చుని మాట్లాడుకున్నాం. ప్రస్తుతం వివాదం పరిష్కారమైంది" అని ఆయన మీడియాకు స్పష్టం చేశారు . తనకు కేటాయించిన నీటిపారుదల శాఖపైనే రామలింగారెడ్డి ప్రధానంగా అభ్యంతరం వ్యక్తం చేసినట్టు డీకే తెలిపారు. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలనే దానిపై స్పష్టమైన అవగాహనకు వచ్చామని పేర్కొన్నారు. "రామలింగారెడ్డి, నేను 1980ల నుంచి మంచి స్నేహితులం. పార్టీలోని సీనియర్లకు సముచిత గౌరవం ఇస్తున్నాం. చిన్న చిన్న అభిప్రాయభేదాలను త్వరలోనే పరిష్కరించుకుంటాం" అని డీకే భరోసా ఇచ్చారు.

రామలింగారెడ్డి వివాదం ముగిసినప్పటికీ, కర్ణాటక మంత్రివర్గంలో అసంతృప్తి పూర్తిగా సమసిపోలేదని తెలుస్తోంది. మరో సీనియర్ మంత్రి కేహెచ్ మునియప్ప కూడా శాఖల కేటాయింపుపై తన సీనియారిటీకి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదంటూ బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు.

# బక్కతండలో ఇసుక మాఫియా అరాచకం బట్టబయలు..!





## బోల్తా పడిన ట్రాక్టర్‌తో బయటపడిన అక్రమ ఇసుక దందా

## మైనర్ డ్రైవర్లతో మృత్యుక్రీడ..

## అధికారుల మౌనంపై ప్రజల ఆగ్రహం

**నర్సింహులపేట జూన్ 06 సూర్య న్యూస్** :-నర్సింహులపేట మండలంలోని బక్కతండ పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా మరోసారి వెలుగులోకి వచ్చింది. ఆకేరు వాగు నుంచి యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్న సమయంలో ఓ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో ఇసుక మాఫియా వ్యవహారం బట్టబయలైంది. ప్రమాదానికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. స్థానికుల కథనం ప్రకారం, ఆకేరు వాగు నుంచి రాత్రివేళల్లో భారీగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే ట్రాక్టర్ల ద్వారా రోజూ అనేక ట్రిప్పులు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడగా, మరో చోట వాగు పక్కనున్న కాలువలోకి ట్రాక్టర్ దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు ఆరోపిస్తున్న వివరాల ప్రకారం, అక్రమ ఇసుక రవాణాలో మైనర్ బాలురను డ్రైవర్లుగా ఉపయోగిస్తున్నారని, దీంతో వారి ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లైసెన్స్ లేని బాలురతో ట్రాక్టర్లు నడిపించడం చట్టవిరుద్ధమే కాకుండా ప్రాణాంతకమని పేర్కొంటున్నారు. అక్రమ ఇసుక తవ్వకాల వల్ల ఆకేరు వాగు సహజ స్వరూపం దెబ్బతింటోందని, భూగర్భ జలాలపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం అక్రమ దందా కారణంగా నష్టపోతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమా,

లేక మాఫియాతో కుమ్మక్కా అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. రాత్రిళ్లు ట్రాక్టర్లు నిరంతరం తిరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి, అక్రమ ఇసుక తవ్వకాలు మరియు రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మైనర్ డ్రైవర్ల వినియోగంపై ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. "బోల్తా పడింది ట్రాక్టర్ కాదు... ఇసుక మాఫియా బండారం" అంటూ బక్కతండ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక దందాపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# 25వ వార్డులో 25 లక్షలతో అభివృద్ధి పనులు

## కౌన్సిలర్ బెండ స్వరూప లాల్రాజు

## హైదరాబాద్ చౌరస్తా నుండి నల్లగొండ చౌరస్తా వరకు 30 ఫీట్ల రోడ్డును నిర్మించాలి

## బాగయత్ స్కూల్ వాటర్ ట్యాంక్ ను రిపేరు చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 6 సూర్య న్యూస్** భువనగిరి మున్సిపల్ 25 వ వార్డులో 25 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు అవార్డు కౌన్సిలర్ బెండే స్వరూప లాల్రాజు తెలిపారు. శనివారం 25వ వార్డ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కౌన్సిలర్ స్వరూప లాల్రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, వార్డ్ లోని సమస్యలను ఎప్పటిక ప్పుడు పరిష్కరించడంతో ప్రస్తుతం వార్డులో సమస్యలు ఏమి లేకుండా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే 25వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధి దీపాలతో పాటు ప్రజలకు నీటి కొరత ఉండకూడదన్న ఉద్దేశంతో బోరు కూడా వేయడం జరిగిందన్నారు. అయితే ఈ వార్డు మధ్యలో నుండి వెళ్లే హైదరాబాద్ చౌరస్తా నుండి నల్లగొండ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పును 30 ఫీట్ల వరకు మాత్రమే చేయాలని కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఈ రోడ్డును 60 ఫీట్లు చేయాలని నిర్ణయించిందని దీనివల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న పేదవారికి చెందిన 100 కుటుంబాల ప్రజలు నిరాశ్రయలవుతారని తెలిపారు. అధికారులు మరొక్కసారి ఆలోచించి ప్రస్తుతం ఉన్న 15 ఫీట్ల రోడ్డును 30 ఫీట్ల రోడ్డు వరకు మాత్రమే వెడల్పు చేయాలని కోరారు. అదేవిధంగా బాగాయత్ స్కూల్ ఆవరణలో గత 30 ఏళ్ల కింద నిర్మించిన



వాటర్ ట్యాంక్ శిధిలావస్థకు చేరుతుందని, పెచ్చులు ఊడిపోయి ఎక్కడ కూలిపోతుందో అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, వెంటనే ఈ వాటర్ ట్యాంక్ ను రిపేర్ చేయాలని రిటైర్ ఉద్యోగులు సమావేశానికి హాజరైన మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ గుజ్జల చికిత రెడ్డి, సూపర్ వైజర్ మూర్తి, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, శ్రీకాంత్, ఆంజనేయులు, ఉపేందర్, నాకోటి రాము, బాలేశ్వర్, సాల్వర్ వేణు, జయప్రకాశ్ లు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో రాష్ట్రాన్ని తాక నున్న రుతుపవనాలు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

## జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## ఈనెల 9న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సులు

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 6 సూర్య న్యూస్** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను అదేశించారు. శనివారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంజిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు.



మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, జిల్లా వైద్యాధికారి మనోహర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెడుతున్న రేవంత్

రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో చురుకుగా ఉన్నారని ఆరోపించారు. అయితే ఈ ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా..పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర సవాళ్లతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు. తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్‌కు మద్దతు ఇస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు.

# మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో జన్మదిన వేడుకలు



**వలిగొండ జూన్ 6 సూర్య న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చేగూరి మల్లేశం జన్మదిన వేడుకలను గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నారగోని పాండు, చేగూరి యాదయ్య, చేగూరి పరమేష్, చేగూరి మురళి, అనిల్, ఉదయ్, ప్రసాద్, సాయి చరణ్, గౌతమ్ ఉదయ్, బన్నీ, భాను, చరణ్, ముఖేష్, చేగూరి మల్లేశం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భీమ లింగం వద్ద శివాలయం అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**వలిగొండ జూన్ 6 సూర్య న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో భీమలింగం వద్ద నూతన శివాలయం నిర్మానానికి ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన అధికారులతో భీమలింగం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి ప్రక్షాలన కోసం వచ్చిన సందర్భంగా భీమలింగశీ వద్ద స్వామి వారి ఆలయ నిర్మాణం కోసం 2 కోట్ల నిధులు మంజూరు చేశారని, మూసి వంతెన నిర్మాణం 46 కోట్లు మంజూరు చేశారని, ఆ ప్రాంతం అభివృద్ధి చేసుకోవటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరిస్తా అని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. భీమలింగశీ వద్ద ఆలయం నిర్మాణం కోసం అధికారులు ప్రణాళికాలు రూపొందిస్తున్నారని, మూసి ప్రక్షాళన చేసి ఆలయ నిర్మాణం అతి త్వరలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక ప్రాంతశీగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, స్థానిక తహశీల్దార్ దశరథ, ఆర్ అండ్ బి అధికారులు ఎస్ఈ రాం బాబు, ఈఈ సరిత, డిఈ సురేందర్, ఇరిగేషన్ అధికారులు డి ఈ జ్యోతి, జె ఈ నాగరాజు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భీమా నాయక్, నాయకులు కుంభం వెంకట పాపి రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి,నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, గరిసే రవి, , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్, జిడబ్ల్యుఎంసి ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్



**హనుమకొండ టౌన్ జూన్ 6 సూర్య న్యూస్:-** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ కోరారు. శనివారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలను మరింత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడంతో పాటు మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన, ద్వంద్వ నమోదు కలిగిన, అనర్హులైన పేర్లను జాబితాల నుంచి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ఇంటింటి ధృవీకరణ ప్రక్రియలో ప్రతి రాజకీయ పార్టీ ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే పరిశీలనలో అర్హులైన ఓటర్ల నమోదు, ద్వంద్వ నమోదుల గుర్తింపు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్ల వివరాల నిర్ధారణలో సహకరించాలని కోరారు. ఎన్నికల చట్టం ప్రకారం ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గంలో, ఒకే ఓటరు నమోదు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు మిస్ కాకుండా, అనర్హుల పేర్లు కొనసాగకుండా రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లు తమ వద్ద ఉన్న గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకదానికి సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని స్వీయ ధృవీకరణ (సెల్ఫ్ అటెస్టేషన్)తో సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిబంధనలు, విధానాలు, కాలపట్టిక, కార్యాచరణ అంశాలపై సమావేశంలో సమగ్ర అవగాహన కల్పించారు. అనుమానాలు, సందేహాలు తలెత్తిన సందర్భంలో తహసీల్దార్లు, సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. త్వరలో బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, శ్రీకాంత్, డిటి సుభాన్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ ఇసంపల్లి జోనా

**హనుమకొండ టౌన్ జూన్ 6 సూర్య న్యూస్:–** స్వయం సహాయక సంఘాల మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ ఇసంపల్లి జోనా ఆకాంక్షించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ (జీడబ్ల్యూఎంసీ), మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు రెండవ రోజు ఏర్పాటు చేసిన ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈడీపీ) శిక్షణ కార్యక్రమంలో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఆర్థిక స్వావలంబనకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్న ఆదనపు కమిషనర్, ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకోవాలని సూచించారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టి నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్‌కు అందిస్తే మరింత ఆదాయం సాధించవచ్చని తెలిపారు.ప్రతి రోజు 120 మంది సభ్యులకు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో వ్యాపార అవకాశాలు, సంస్థల నిర్వహణ, ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెటింగ్, ఆర్థిక ప్రణాళిక, వ్యాపార విస్తరణ వ్యూహాలు వంటి అంశాలపై



నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ పథకాలు, లైసెన్సులు, నాణ్యత ప్రమాణాలు, ఆహార భద్రతా నిబంధనలపై కూడా వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవడంతో పాటు తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి మరింతగా దోహదపడగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆమోదిత శిక్షణ భాగస్వామ్య సంస్థ నిపుణులు మోహన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వర్, ఉప కమిషనర్ సమ్మయ్య, మెప్మా సిటీ మిషన్ మేనేజర్లు రమేష్, రజిత, టీఎంసీ వెంకట్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రవీణ్, సునీత, సుజాత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**హనుమకొండ టౌన్ జూన్ 6 సూర్య న్యూస్:–** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను అదేశించారు.శనివారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 21న నిర్వహించే నీట్ పరీక్ష, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, వివిధ శాఖల జిల్లా అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాల్లో నీట్ పరీక్ష నిర్వహణకు



సంబంధించిన అంశం గురించి సిఎస్ రామకృష్ణారావు అడుగగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ వివరాలు తెలియజేశారు. జిల్లాలో నీట్ పరీక్ష నిర్వహణకు పటిష్ట చర్యలు చేపడతామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను పూర్తి చేస్తామన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలోనూ నిర్వహించిన పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేసి విజయవంతంగా నిర్వహించామని, అదేవిధంగా జూన్ 21న నిర్వహించే నీట్ పరీక్ష కు పటిష్ట ఏర్పాట్లు చేస్తామన్నారు. పరీక్ష నిర్వహణలో రూట్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించనున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల తొమ్మిదో తేదీన హైదరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే సభకు జిల్లా నుండి మహిళా సంఘాల సభ్యులు ఆర్టీసీ బస్సుల్లో సకాలంలో చేరే విధంగా చూడాలన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా యువజన, క్రీడాధికారి కొత్త ప్రశాంత్, హనుమకొండ ఏసిపి నరసింహారావు, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, జిల్లా పౌర సరఫరాలు శాఖ అధికారి మహ్మద్ వాజీద్ అలీ, సివిల్ సప్లై కార్పోరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్దార్థ నాయక్, ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్, నీట్ ఎగ్జామ్ జిల్లా కో ఆర్డినేటర్ భిక్షపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం






**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**పోచంపల్లి వస్త్రాల గొప్పతనాన్ని ఎంపీలకు వివరించేవాడిని - గుత్తా సుఖేందర్ రెడ్డి**

**పోచంపల్లి వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి**

**చేనేత వస్త్రాలు ధరించి మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి**

**హైటెక్స్ ను సందర్శించండి పోచంపల్లి వస్త్రాలు కొనుగోలు చేయండి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 6 సూర్య న్యూస్**

చేనేత కార్మికుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయటంతో పాటు, వారికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో హైటెక్స్ లో పోచంపల్లి వస్త్రాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల, సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. పోచంపల్లి చేనేత కళ కు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.శనివారం హైటెక్స్ లో ఏర్పాటు చేసిన థ్రెడ్ పోచంపల్లి చేనేత ఎగ్జిబిషన్ కు మంత్రి విచ్చేసి ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్స్ ను మంత్రి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పోచంపల్లి చేనేత కళా వైభవాన్ని ప్రపంచానికి మరింత చేరువ చేసే లక్ష్యంతో హైదరాబాద్లోని హైటెక్స్లో జూన్ 7 వరకు నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. మాదాపూర్ హైటెక్స్ లో పోచంపల్లి థ్రెడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాల్ లోని స్టాల్స్ అన్నింటిని ఆయన సందర్శించి , వర్తకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి ఉందన్నారు. తాను ఎంపీగా ఉన్న కాలంలో పోచంపల్లి శాలువలను ఢిల్లీలో సహచర ఎంపీలు , కేంద్ర మంత్రులకు కప్పి భూదాన్ పోచంపల్లి వస్త్రాల గొప్పతనాన్ని వివరించే వాడినని ఆయన తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశానని ఈ సందర్భంగా వివరించారు. చేనేత వస్త్రాలను ధరించి , మన సాంస్కృతి , సంప్రదాయన్నీ కాపాడుకోవాలని ఆయన తెలిపారు. హైటెక్స్ లో జరిగే వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని సందర్శించి, నాణ్యత కలిగిన వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథం, జిల్లా చేనేత అధికారి శ్రీనివాస్, డిపిఆర్ఓ అరుంధతి, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

## రేపు తెలంగాణలో ఐదు జిల్లాలకు భారీ వర్ష సూచన

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించేందుకు వాతావరణం అనుకూలిస్తోంది. ఈ క్రమంలో జూన్ 7 (ఆదివారం) నాడు రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిక జారీ చేసింది. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ఐఎండీ వెల్లడించిన తాజా బులెటిన్ ప్రకారం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అలాగే, రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లోనూ పలుచోట్ల ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో రానున్న 24 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షపు జల్లులు పడే వీలుందని అంచనా వేశారు. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 38 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో రుతుపవనాలు రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నట్లు వాతావరణ కేంద్రం వివరించింది.



# కళ్యాణ్ లక్ష్మి -షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**అశ్వాపురం జూన్ 6 సూర్య న్యూస్ :–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెనుపాక నియోజకవర్గం అశ్వాపురం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన మొత్తం రూ. 38,42,408 విలువ గల చెక్కులను లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సూర్యప్రకాష్, హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్, ఎంఫీపీ సూపరింటెండెంట్ పిచ్చేశ్వరరావు, ఆర్ఐ లీలావతి, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, వేములపల్లి రమేష్, సర్పంచులు సబ్కా పిచ్చయ్య, కోర్సా కృష్ణ, ఇర్పా కవిత, జిమ్మా ఝాన్సీ, కుంజా జాను, మూలమ్మ, లంకమల్ల కొండలరావు, సోడే వెంకటేశ్వర్లు, తెల్లం వీరభద్రం, ఎం.డి. షార్ఫుద్దీన్, వేముల విజయ్, కోలా శశికాంత్, నూకల సంపత్, షారుక్ పాషా, పర్సబోయిన సోమలింగం, రావుల వీరభద్రం, బట్టి వెంకన్న, బాలిన నరేష్, రావులపల్లి నరసింహారావు, కుర్రం పిచ్చయ్య, వంగూరి మధు, కుర్రం నరసింహారావు, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రఘుబాబు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 6 సూర్య న్యూస్** ప్రభుత్వ విప్, డిసిసి అధ్యక్షులు, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జన్మదిన సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు శనివారం ఐలయ్యను కలిసి, శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే పాయం




**అశ్వాపురం జూన్ 6 సూర్యా న్యూస్ :–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం ఆనందపురం గ్రామానికి చెందిన ఆశ శోభన్ బాబు, సుధారాణి దంపతుల కుమారుడు ఆశ భవన్ తేజ్ ఇంటర్మీడియట్‌లో 970 మార్కులు సాధించగా, వారి కుమార్తె పదవ తరగతిలో 600 మార్కులకు 555 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా విద్యా రంగంలో అద్భుత విజయాలు సాధించగలరని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు.అనంతరం లంకమల్ల కొండల్ రావు ఆతిథ్యంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులతో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ ఊసా అనిల్ కుమార్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, సర్పంచులు సబ్కా పిచ్చయ్య, కోర్సా కృష్ణ, ఇర్పా కవిత, జిమ్మా ఝాన్సీ, కుంజా జాను, మూలమ్మ, లంకమల్ల కొండల్ రావు, వేములపల్లి రమేష్, సోడే వెంకటేశ్వర్లు, తెల్లం వీరభద్రం, ఎం.డి. షార్ఫుద్దీన్, వేముల విజయ్, కోలా శశికాంత్, నూకల సంపత్, షారుక్ పాషా, పర్సబోయిన సోమలింగం, రావుల వీరభద్రం, బట్టి వెంకన్న, బాలిన నరేష్, రావులపల్లి నరసింహారావు, కుర్రం పిచ్చయ్య, వంగూరి మధు, కుర్రం నరసింహారావు, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ

**రామగిరి జూన్ 06 సూర్య న్యూస్:–** రామగిరి మండలం చందనపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొన్నం సారయ్య, కామ అభిరామ్ లు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా మృతుల కుటుంబాలను శనివారం రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులు బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు, ముస్త్యాల మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, యూత్ నాయకుడు యోరవెల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి బాల పంచాయితీలు




## సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత

**హనుమకొండ టౌన్ జూన్ 6 సూర్య న్యూస్:-** గ్రామ అభివృద్ధి, పిల్లల పిల్లల రక్షణలో బాల పంచాయతీలు ముఖ్య భూమిక పోషిస్తాయని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ స్టేట్ విమెన్ సేఫ్టీ వింగ్ పోలీస్ డిపార్ట్మెంట్ సూచనల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అండ్ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలం వంగపాడు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాల పంచాయతీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత హాజరై మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాల పంచాయతీ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటి యొక్క ఉద్దేశము పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించి పిల్లల చేత వారి సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలు చూపించుటకు ప్రభుత్వము, ఎన్జీవో సంస్థలు కృషి చేసే ముఖ్య ఉద్దేశ్యముతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ యొక్క బాల పంచాయతీలో ఉన్న సభ్యులు వారి వారి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాల కొరకు కృషి చేస్తారని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వము, ప్రభుత్వాధికారులు పిల్లలు గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించుటకు తగిన చొరవ చూపాలని తెలిపారు. భవిష్యత్తు కాలంలో గ్రామ అభివృద్ధిలో ఈ యొక్క బాల పంచాయతీల పాత్ర ఎంతగానో ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా పిల్లల సంరక్షణతో పాటు పాఠశాల గ్రామ అభివృద్ధిలో బాల పంచాయితీలు ముఖ్య భూమిక పోషిస్తాయని సూచించారు. ఈ సందర్భంగా బాల పంచాయతీకి ఎన్నికైన అభినందించడం జరిగింది. డీసీపీ చేతుల మీదుగా ఎన్నికైన పిల్లలందరికీ బ్యాడ్జీలు ధరింపజేయడం జరిగింది. బాల పంచాయతీ కార్యక్రమాలు నమోదు చేయడానికి ఏర్పాటు చేసిన రిజిస్టరు బుక్లెట్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్వచ్ఛంద సంస్థలు రానున్న రెండు సంవత్సరాలు కూడా పిల్లలకు తగిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమం నందు విశిష్ట అతిథిగా హాజరైన విమెన్ సేఫ్టీ వింగ్ హైదరాబాద్ డిఎస్పి ఎర్రా హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టులో భాగంగా బాల పంచాయతీలు శనివారం రోజున 8 గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని కాబట్టి పిల్లలు గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టికి విమెన్ సేఫ్టీ వింగ్ తీసుకువెళ్లి వాటి పరిష్కారం మార్గాలు కనుగొంటామని తెలిపారు రానున్న రోజుల్లో ఈ యొక్క కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడానికి తగిన ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం నందు మై ఛాయిసెస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ జన్ను క్రాంతి, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జాన్ నరసింహులు , సీఐ మహేందర్ ,ఎస్సై రవి, సి డబ్ల్యూ సి కమిటీ సభ్యులు దామోదర్, షీ టీమ్ ఎస్సై స్వాతి,ఎంఈఓ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్సై సుధాకర్, ఎఫ్ ఎమ్ ఎమ్ సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష,చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ భాస్కర్, తదితరులతోపాటు మాజీ కార్పొరేటర్ రవి నాయక్,మన ఊరు మనబడి కోఆర్డినేటర్ దోమ కుమార్, పోలీస్ సిబ్బంది,భాగ్యలక్ష్మి, రామారావు,శ్రీనివాస్,ఇస్మాయిల్, కుమారస్వామి,వంశీ, తదితరులతోపాటు ఎన్జీవో ప్రతినిధులు సుదర్శన్,జమున,జగన్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తల్లి-దండ్రులు హాజరైనారు.

# ఈనెల 20న భువనగిరిలో లోక్ అదాలత్ - మాధవి లత

**జిల్లాలో రాజీ పడే కేసులను గుర్తించి వెంటనే నోటీసులు పంపాలి**

**లోక్ అదాలత్ నిర్వాహణపై విస్తృత ప్రచారం నిర్వహించాలి**

**రాజీవలన కక్ష దారుల మధ్య సంబంధాలు బలపడతాయి**

**లోక్ అదాలతో పై అన్ని అన్ని పోలీస్ స్టేషన్ లకు మార్గదర్శకాలు జారి**

**గ్రేస్ చిల్డ్రన్ హోమ్ సందర్శన**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 6 సూర్యాన్ న్యూస్** ఈనెల 20న భువనగిరి జిల్లా కోర్టులో నిర్వహించనున్న లోక్ అదాలత్ లో కక్ష దారులు తమ ఫిర్యాదులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వి. మాధవి లత తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి. మాధవి లత జిల్లాలోని జూనియర్ సివిల్ జడ్జెస్, అదనపు ఎస్. పి లక్ష్మి నారాయణ, జిల్లాలోని డి. ఎస్. పి లు, ఎ పి పి ఒలు, ఎక్సైజ్ పోలీస్ వారిచే ఇదే నెల జూన్ 20వ తేదిన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశములో వారు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రాజీ పడదగు కేసులను గుర్తించి సదరు కక్షిదారులకు త్వరితగతిన నోటీసులు అందచేయాలన్నారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని, ప్రి సిట్టింగ్స్, మీడియేషన్ ప్రతీ కోర్టు పరిధిలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రాజీ ద్వారా పరిష్కరించుకోవ టం వలన కక్షిదారుల మధ్య సంబంధాలు బలపడటమే కాక, జిల్లాలో అధిక కేసుల పెండింగ్ భారం తగ్గి నేర తీవ్రత ఎక్కువ ఉన్న కేసులపై దృష్టిసారించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ద్వారా లోక్ అదాలత్, న్యాయ సేవల ఆడియోలను వినిపించాలని, ఈ లోక్ అదాలత్ లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు, బ్యాంకు, టెలిఫోన్, చిట్ ఫండ్స్, చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలాన కేసులను పరిష్కరించుకోవచ్చని కక్షిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అదనపు ఎస్ పి లక్ష్మి నారాయణ మాట్లాడుతో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై అన్ని చర్యలు తీసుకోవడమైనదని, ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్ ఎస్. ఐ లకు మార్గదర్శకాలు జారీ చేయడమైనదని తెలిపారు. ఆ తదుపరి భువనగిరిలోని గ్రేస్ చిల్డ్రన్ హోంను సందర్శించి మెరుగైన నిర్వహణకై నిర్వాహకులకు తగు సూచనలు చేసారు మరియు బాలురను ఈ వేసవి కాలంలో వారికి తగిన ఆటలు, పాటలు, చిత్రాలేఖనం సంబంధిత అంశాలపై ప్రత్యేక శిక్షణను ఇవ్వాలని తెలిపారు.



# నిజాం పాలన తలపించేలా

## భూ నిర్వాసితుల పట్ల సింగరేణి వైఖరి...?

**ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్**

**రామగిరి జూన్ 6 సూర్య న్యూస్:-** రామగిరి మండలంలో సింగరేణి యాజమాన్యం భూనిర్వాసితుల పట్ల అనుసరిస్తున్న వైఖరి నిజాం పాలనను తలపించే విధంగా ఉందని ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. రామగిరి మండలం సేంటినది కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూనిర్వాసితులు తమ వ్యక్తిగత అవసరాల కోసం, కుటుంబ అత్యవసర ఖర్చులు కోసం తమ ప్లాట్లు విక్రయించుకోవాలనుకుంటే రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం అత్యంత దురదృష్టకరమని ఆయన విమర్శించారు. కలెక్టర్ ఆదేశాలున్నాయని చెప్పి రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడ్డుకోవడం అధికారుల నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజల హక్కులను కాలరాస్తూ భూనిర్వాసితులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. అర్జీ 3 ఏరియా అధికారులు ఆడుతున్న ఈ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఒక సర్వే నంబర్లో 50 ఎకరాల భూమి ఉండి సింగరేణికి కేవలం 20 ఎకరాలు మాత్రమే అవసరమైనప్పటికీ మొత్తం సర్వే నంబర్లో ఉన్న భూములన్నింటిపై రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం అన్యాయమన్నారు. అవసరమైన భూమిని మాత్రమే స్వాధీనం చేసుకోవాల్సిన చోట సంబంధం లేని భూముల యజమానుల హక్కులను కూడా హరించడం సమంజసం కాదన్నారు.రామగిరి మండలంలోని సింగరేణి ప్రభావిత గ్రామాల్లో 10 నుండి 15 సంవత్సరాల క్రితం భూనిర్వాసితులకు పునరావాసంలో భాగంగా కేటాయించిన



భూములు, ప్లాట్లు, ఆస్తుల రిజిస్ట్రేషన్లను ప్రస్తుతం అడ్డుకోవడం మరింత అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గతంలో అన్ని ప్రభుత్వ అనుమతులతో కేటాయించిన ఆస్తులపై నేడు ఆంక్షలు విధించడం వల్ల భూనిర్వాసిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. భూనిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్లో ఉన్న రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఈ అంశాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, భూనిర్వాసితుల హక్కుల పరిరక్షణ కోసం న్యాయపరంగా హైకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ప్రజల హక్కులను కాలరాసే చర్యలను సహించబోమని, భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలని పట్టణ అద్యక్షుడు తీగల శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు ఆయాల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం.

**మండల విద్యాశాఖ అధికారి వి. వీరస్వామి**



**అశ్వాపురం జూన్ 6 సూర్య న్యూస్:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, ఆయాల నియామకాలకు సంబంధించి అశ్వాపురం మండల పరిధిలోని రెండు పాఠశాలల్లో ఖాళీలు ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారి వి.వీరస్వామి తెలిపారు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జగ్గారం ప్రాథమికోన్నత పాఠశాల మరియు బంజర నెల్లిపాక (సవ్వళ్ల గూడెం)ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మండలం లోని అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రీ ప్రైమరీ టీచర్ ల పోస్టుకు ఇంటర్,ఆయాల పోస్టుకు ఏడవ తరగతి అర్హత ఉండాలని ఈ రెండింటికి వయస్సు 18 నుండి 44 సంవత్సరాలు ఉండాలని అన్నారు. దరఖాస్తుతొ పాటు ఆధార్,కులం,నివాసం,రెండు పాస్ ఫోటో లతో పాటు అర్హతలకు సంబంధించి తదితర ధ్రువపత్రాల లను జత పరచాలని జత పరిచిన జిరాక్స్ ప్రతులను గెజిటెడ్ అధికారి ద్వారా ధృవీకరించి దరఖాస్తుకు జతచేసి మండల విద్యాశాఖ కార్యాలయంలోఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని ఎంఈఓ వీరస్వామి ఓ ప్రకటనలో తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జెడ్పిటిసి



**రామగిరి జూన్ 06 సూర్య న్యూస్:-** రామగిరి మండలం ఆదివారం పేటకు చెందిన ఉమ్మడి ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారంపేట గ్రామ సమస్యలు, ఇతర పనులు వివరించగా మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లధ్నాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# సీరోలు మండలాన్ని గంజాయి రహిత మండలం గా తీర్చిదిద్దాలి.

**గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ.**

**ప్రతి మండలానికి 50 టెస్ట్ కిట్లు పంపిణీ.**

**యువత భవిష్యత్తు కాపాడడమే లక్ష్యం : ఎస్సై గండ్ర సంతోష్.**




**సీరోల్ జూన్ 6 సూర్యా న్యూస్ :-** సీరోల్ మండల కేంద్రంలో. మహబూబాబాద్ జిల్లా పోలీసు అధికారి (ఎస్పీ) ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టినట్లు ఎస్సై గండ్ర సంతోష్ తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గంజాయికి అలవాటు పడ్డ యువకులను గుర్తించేందుకు ప్రత్యేక టెస్ట్ కిట్లను వినియోగిస్తున్నామని చెప్పారు. గంజాయి సేవిస్తున్నారా లేదా అనే విషయాన్ని సులభంగా గుర్తించే విధంగా ఈ టెస్ట్ కిట్లు పనిచేస్తాయని, వాటి వినియోగ విధానాన్ని విలేకరులకు వివరించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వారి భవిష్యత్తును కాపాడాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మండలానికి 50 చొప్పున టెస్ట్ కిట్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహించి గంజాయి వినియోగదారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ అందించడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు, తల్లిదండ్రులు, యువత సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. 8712656999. ఈ నెంబర్కు వెనక మీరు గంజాయి సమాచారాన్ని అందించినట్లయితే కేసు కేసు నమోదు చేయడమవుతుంది సమాచారం అందించిన వ్యక్తి పేరుని గోప్యంగా ఉంచబడుతుందని సమాచారం ఇచ్చిన వ్యక్తికి 5000 రూపాయల నగదు బహుమతి ఉంటుందని ఆయన తెలిపారు

# గ్రామసభలో అభివృద్ధి అంశాలపై చర్చ

**సిరోలు జూన్ 6 సూర్య న్యూస్:-** కాంపల్లి తండా (సక్రాం నాయక్ తండ) గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం, రోజున గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి ఎస్.కె. గౌస్ హాజరయ్యారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి లెనిన్, వ్యవసాయ విస్తరణ అధికారి భరత్, సర్పంచ్ తేజావత్ భిక్షం, ఉప సర్పంచ్ తేజావత్ మంజుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, రైతులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని అధికారులు సూచించారు.



# ఎమ్మెల్యే సహకారంతో భువనగిరి పట్టణం అభివృద్ధి





**మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి**

**ఘనంగా ప్రజాపాలన ప్రగతి పదం కార్యక్రమం ముగింపు**

**పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన**

**వర్షాల సంసిద్ధత ముందస్తు ప్రణాళిక**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 6 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో భువనగిరి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ తెలిపారు. ప్రజా పాలనతో ప్రగతి పథంలో భువనగిరి( వార్డుల) ముగింపు సభలలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని 14, 15, 17, 18, 19, 21, 25, 28, 30, 32 వార్డుల్లో నిర్వహించబడు తున్న వార్డు సభలలో భాగంగా వార్డు నం.15, 28, 30, 32లలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ తో పాటు,మున్సిపల్ కమిషనర్ కే. చంద్ర ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక వార్డు సభ్యులు నాజియ రహమాన్ జహంగీర్, సుదగాని సరిత రాజు, శ్రీ యం.డి. లయాఖ్ అహ్మద్, బర్రె సంఘవి కరుణాకర్ అధ్యక్షతన సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో ముందుభాగం లో

ఉన్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ముగింపు సభల ద్వారా పట్టణ ప్రజలకు సాలిడ్ వెస్ట్ మేనేజిమెంట్ రూల్స్-2026, జల్ సంచయ్-జల్ భగీరత పథకం క్రింద ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాలువల శుభ్రం, పూడికతీత పనులు, వర్షాకాల సంసిద్ధత కార్యాచరణ ప్రణాళిక, మంచినీటి సరఫరా-నిర్వహణ, నీరు నిలిచే ప్రాంతాల నివారణ, పారిశుధ్యం, రోడ్ల నిర్వహణ, వీధి దీపాలు, మొక్కలు-పర్యావరణ సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నెహ్రూ నాయక్ రూ.25 వేల విరాళం.

**యాదవుల ఆరాధ్య దైవం ఆలయ అభివృద్ధికి అండగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు.**



**డోర్నకల్ ప్రతినిధి జూన్ 6 సూర్యా న్యూస్ :-** యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులకు రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తన సేవాభావాన్ని చాటుకున్నారు. డోర్నకల్ పట్టణంలోని ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధుల సేకరణలో భాగంగా ఈ విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆలయం యాదవ సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని, ఆలయ నిర్మాణం పూర్తయితే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సమాజాభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.యాదవ సంఘ నాయకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి చేయూతనందించిన నెహ్రూ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవా కార్యక్రమాల్లో ఆయన ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని కొనియాడారు.ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమంలో యాదవ సంఘ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. “గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళం అందించిన మాలోత్ నెహ్రూ నాయక్ ఆధ్యాత్మిక, సామాజిక సేవలకు మరోసారి చేయూత“

# గాలివారిగూడెంలో ఘనంగా ‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక‘ గ్రామ సభ.





**సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధే ధ్యేయం: సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్.**

**సీజనల్ వ్యాధులు, పోషకాహారంపై అధికారుల అవగాహన.**

**డోర్నకల్ ప్రతినిధి జూన్ 06 సూర్య న్యూస్:-** మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక‘ లో భాగంగా గ్రామ సభను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు గ్రామ ప్రజలు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామంలోని ప్రతి సమస్యను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యత: డాక్టర్ గుగులోతు రవిగ్రామ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ముంచుకొస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటి విషయంలో జాగ్రత్తలు వహించాలని అవగాహన కల్పించారు.పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఐసీడీఎస్ సూపర్వైజర్ ఉష మాట్లాడుతూ.. మహిళలు, గర్భిణులు, బాలింతలు చిన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించడానికి పౌష్టికాహారం (న్యూట్రిషన్) ఎంతో అవసరమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను, పోషక విలువలు గల ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**అభివృద్ధి పనుల వివరణ:**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఈ గ్రామంలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పన, వివిధ అభివృద్ధి పనుల పురోగతిని ప్రజలకు వివరించారు. నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన అవగాహన కల్పించారు. ఈ గ్రామ సభలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్‌లో మేకల మారుతి యాదవ్‌కు చోటు

**-క్లబ్ సభ్యులందరి సేవా తపనకు, సమిష్టి కృషికి లభించిన గౌరవం**



**రామగిరి జూన్ 06 సూర్య న్యూస్:-** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్ అధ్యక్ష పదవి కాలం ఈ నెల 30న ముగుస్తుంది. అయితే వీరి నాయకత్వంలో క్లబ్ చేస్తున్న సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్‌లో స్థానం దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ జిల్లా క్యాబినెట్‌లో నాకు అవకాశం రావడం వ్యక్తిగత గుర్తింపు మాత్రమే కాదు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులందరి సేవా తపనకు, సమిష్టి కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నాను. సమాజ సేవే లక్ష్యంగా మరింత అంకితభావంతో పనిచేస్తున్నామని తెలిపారు. లయన్స్ క్లబ్ 320జీ జిల్లా (ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలు) పరిధిలోని 94 లయన్స్ క్లబ్‌లకు 2026-27 సంవత్సరానికి జిల్లా గవర్నర్‌గా లయన్ మోర బద్రేశం, మొదటి ఉప గవర్నర్‌గా లయన్ గుటుక చంద్రప్రకాశ్, రెండవ ఉప గవర్నర్‌గా లయన్ ఉదరి చంద్రమోహన్ ఎన్నికయ్యారు. వీరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్యాబినెట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్‌ను జిల్లా క్యాబినెట్ కి ఎంపిక చేశారు. జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 7న కరీంనగర్‌లోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా తనను జిల్లా క్యాబినెట్‌కు ఎంపిక చేసిన జిల్లా గవర్నర్ మోర బద్రేశం, ఉప గవర్నర్లు గుటుక చంద్రప్రకాశ్, ఉదరి చంద్రమోహన్‌లకు, అలాగే సహకరించిన రీజినల్ చైర్మన్ శశాంక్, జోనల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులందరికీ మేకల మారుతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా క్యాబినెట్‌లో స్థానం దక్కిన మేకల మారుతి యాదవ్‌కు క్లబ్ సభ్యులు, లయన్స్ నాయకులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు

**-కుటుంబ పెద్దను కోల్పోయిన బాధలోనూ గొప్ప నిర్ణయం**



**రామగిరి జూన్ 06 సూర్య న్యూస్:-** కుటుంబ పెద్దను కోల్పోయిన తీవ్ర విషాదంలోనూ మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉన్నత భావంతో ఒక కుటుంబం నేత్రదానానికి ముందుకు వచ్చి మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.రామగిరి మండలం చందనాపూర్ కు చెందిన పొన్నం సారయ్య గౌడ్ (55) మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులు తమ దుఃఖాన్ని పక్కనబెట్టి నేత్రదానానికి అంగీకరించారు. వారి గొప్ప నిర్ణయంతో సేకరించిన రెండు కార్నియాల ద్వారా ఇద్దరు దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు చూపు ప్రసాదించే అవకాశం లభించింది. ఈ విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి వెంటనే స్పందించి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కేవస్ వాసు, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్‌లను సంప్రదించి నేత్రాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ నేత్రదానానికి అంగీకరించిన సారయ్య గౌడ్ భార్య సరోజన, కుమారులు అభిషేక్, కిషోర్, రాకేష్, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి నిర్ణయం మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు, కార్యక్రమాన్ని సమన్వయం చేసిన సదాశయ ఫౌండేషన్ సభ్యులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగు నింపే మహాదానం నేత్రదానం. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.



# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**ఇనస్పెక్టర్ లు ప్రవీణ్ బాబు తేజం రెడ్డి**

**ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళికలో భాగంగా అరోరా కాలేజీలో అవగాహన కార్యక్రమం**

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

**మారకద్రవ్యాల వినియోగం వల్ల అనేక శారీరిక రుగ్మతలు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 6 సూర్య న్యూస్** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా బాధ్యతయుతమైన ఎదగగలరని భువనగిరి పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ బాబు, తేజం రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు శనివారం భువనగిరిలోని అరోరా కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ బాబు, ఇన్‌స్పెక్టర్ తేజం రెడ్డి, కానిస్టేబుల్ శ్రీహరి, మహిళా కానిస్టేబుల్ మమత పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు ప్రస్తుతం సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారం రక్షణ, బలమైన పాస్‌వర్డ్‌ల వినియోగం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే మహిళల భద్రత, షీ టీమ్ సేవలు, మహిళల రక్షణ కోసం అందుబాటులో ఉన్న చట్టపరమైన సదుపాయాలు గురించి వివరించారు. అదేవిధంగా యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలు గురించి తెలియజేస్తూ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత గురించి వివరించారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని, ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు.

# సింగరేణి పరిరక్షణ సదస్సుకు భారీగా తరలిరండి

### -ఏఎల్పి మైన్ వద్ద కార్మికులను చైతన్యపరచిన టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి

**రామగిరి జూన్ 06 సూర్య న్యూస్:–** సింగరేణి పరిరక్షణ కోసం, కార్మికుల ప్రయోజనాలు, హక్కుల సాధన, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నేడు సాయంత్రం గోదావరిఖనిలో నిర్వహించనున్న భారీ సదస్సుకు సింగరేణి కార్మికుల పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య కోరారు. శనివారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ వద్ద కార్మికులను కలుసుకొని తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని సింగరేణి స్థితిగతులను, కంపెనీలో జరుగుతున్న అవకతవకలు, కుంభకోణాలను వివరించి కార్మికులను చైతన్యపరిచే సింగరేణి పరిరక్షణ సదస్సును నిర్వహించనున్నట్లు వివరించారు. ఇటీవల కాలంలో సింగరేణి కంపెనీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను నిర్వహించి సింగరేణి కంపెనీ గడ్డు పరిస్థితిల్లో ఉందని పేర్కొన్న విషయాన్ని కార్మికులకు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండున్నర సంవత్సరాలలోనే సింగరేణిలో అనేక అవకతవకలు పెద్ద ఎత్తున అవినీతికి సంబంధించిన వ్యవహారాలు జరగడంతో కంపెనీ ప్రతిష్ట దిగజారుతున్నదన్నారు. ఎన్నికలకు ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి తమ పదవీకాలం పూర్తవుతున్న ఒక్క హామీని సైతం నెరవేర్చలేక కార్మికులను దగా చేశాయని విమర్శించారు. కెసిఆర్ కారుణ్య నియామకాల పేరుతో 15000 మందికి పైగా తండ్రి ఉద్యోగాలనుకొడుకుల ఇవ్వగా వాటిలో సైతం విజిలెన్స్ కమిషన్ ద్వారా విచారణ చేస్తామని ప్రభుత్వ పెద్దలు పేర్కొనడం అత్యంత దుమార్గమని, ఇది కార్మికులను భయపెట్టడమేనని విమర్శించారు. గైర్హాజరు కార్మికులను పూర్తి ఉద్యోగంలో నుండి తీసివేయడానికి యాజమాన్యం సిద్ధమవుతుందని, కొత్త పద్ధతిని సైతం అమలు చేసేందుకు ముందుకు సాగుతున్నదని ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులంతా సంఘటితంగా చైతన్య వంతం అవడం ద్వారానే మన అస్తిత్వాన్ని కాపాడుకోగలమని



వివరించారు. కేవలం సింగరేణి సంస్థలో జరుగుతున్న పరిణామాలు, అవకతవకలు వల్ల కార్మికులకు జరుగుతున్న నష్టం, కంపెనీ భవిష్యత్తు లాంటి అంశాలపై జరిగే అతి ముఖ్యమైన సదస్సుకు పెద్ద సంఖ్యలో కార్మిక సోదరులు విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ వివి గౌడ్ ,సెంట్రల్ కమిటీ నాయకులు గట్టు శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఓర్ మెన్ తేజ, ఇతర పిట్ కమిటీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మొండికుంట యువకుడికి కవిశ్రీ“ బిరుదు వరించింది..



**అశ్వాపురం జూన్ 6 సూర్య న్యూస్ :–**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం మొండిగుంట గ్రామానికి చెందిన యువకు డు సాహిత్యంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్యామల లింగారెడ్డిని సాహితీ “కవిశ్రీ “

విశిష్ట బిరుదును అందుకోనున్నారు.అశ్వాపురం : మొండికుంట గ్రామానికి చెందిన శ్యామల లింగారెడ్డి హైస్కూల్ చదువుల నుండే కవిత్వశీ పై ప్రతిభ కనబరుస్తూ సాధారణ పదాలకు భిన్నంగా, మనసును రంజింపజేసే మరియు ఆలోచింపజేసే సృజనాత్మక సాహిత్య ప్రక్రియను కవిత్వం రాసే వారు ఆయన . సమాజంలోని మార్పులు, అనుభవాలు, ఆవేదనలు, ఆర్తిని అక్షర రూపంలో వ్యక్తం చేసే కవిత్వం లింగారెడ్డి కలం నుండి జాలువారిన ఆణిముత్యాలు ఎన్నో ఎన్నెన్నో .... ఆయన కవితలు ఎన్నో రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికయ్యాయి ఆయన ప్రతిభకు

నేషనల్ “మహతి సాహితి కవి సంగమం“ సంస్థ తెలంగాణ నుండి మొండికుంట గ్రామానికి చెందిన శ్యామల లింగారెడ్డికి “ మహాతీ కవిశ్రీ “ బిరుదుకు ఎంపిక చేసింది.ఈ బిరుదును ఈనెల 21న హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రధానం( అంకితం) చేయనున్నారు.“కవిశ్రీ “ బిరుదు అవార్డు అందుకోబోతున్న శ్యామల లింగారెడ్డిని అనేకమంది సాహితీవేత్తలు, స్థానికులు అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

# హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాధించిన రవిని సన్మానించిన మాజీ ఎంపీపీ



**రామగిరి జూన్ 06 సూర్యా న్యూస్:–** తెలంగాణ రాష్ట్ర హై కోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎలక్షన్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఫలితాల్లో విజయ ఢంకా మోగించిన పొనంపెల్లి రవిని రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ శనివారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రామగిరి మండలం రామయ్యపల్లి (బుధవారంపేట)కి చెందిన పొనంపెల్లి రవి గ్రామానికి అవసరం అయిన న్యాయ సహాయాన్ని అందించాలని గ్రామ అభివృద్ధి కృషి చేయాలని కోరారు.

# ఘనంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు





**యాదగిరిగుట్ట మండల జూన్ 06 సూర్య న్యూస్** :–యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఉదయం నుంచే అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను ఉత్సాహభరితంగా జరిపారు.జన్మదిన సందర్భంగా బీర్ల అయిలయ్య ఉదయం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు.తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో భాగంగా, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు బీర్ల అయిలయ్యకి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులకు నిత్యావసర ఆహార సరుకులను పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గం, నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి.అభిమానులు ఏర్పాటు చేసిన భారీ క్రేన్ గజమాలతో బీర్ల అయిలయ్యని ఘనంగా సత్కరించారు.సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా, పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అదేవిధంగా విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి తన సహకారాన్ని తెలియజేశారు.ఉదయం నుండి సాయంత్రం వరకు బీర్ల నిలయం వద్ద అభిమానులు, ప్రజలు, కార్యకర్తల రాకపోకలతో ప్రాంతం జనసంద్రంగా మారింది. జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య వైభవంగా సాగాయి.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామి ఆలయంలో మహిళల ప్రత్యేక పూజలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి. జూన్ 6 సూర్య న్యూస్:–** కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం మహిళ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికమాసం లో భాగంగా మహిళలు వివిధ రకాల పండ్లు, కానుకలు ఆలయ అర్చకుడు శ్రీనివాస్ శర్మకు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వన్యప్రాణులు, పక్షుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం

### -పారుపల్లి పెద్ద చెరువు వద్ద బర్డ్ వాక్, వన్యప్రాణుల అవగాహన కార్యక్రమం

### జీవ వైవిధ్య పరిరక్షణతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యం

### -గ్రామస్తులు, యువతకు బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్ ద్వారా పర్యావరణ అవగాహన

### మంథని అటవీ రేంజ్ అధికారి వినయ్ నాయక్

**రామగిరి జూన్ 06 సూర్య న్యూస్:–**



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా వన్యప్రాణులు, పక్షుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ అన్నారు. శనివారం ముత్తారం(మంథని) మండలంలోని పారుపల్లి, మైదంబండ, బేగంపేట సెక్షన్‌లో ఉన్న పారుపల్లి పెద్ద చెరువు వద్ద బర్డ్ వాక్స్ అండ్ వైల్డ్ లైఫ్ అవేర్‌నెస్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువతకు అడవుల్లో నివసించే వివిధ రకాల పక్షులు, వన్యప్రాణులు, జీవ వైవిధ్యం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో పక్షులు, వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జీవ వైవిధ్య పరిరక్షణ ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. అడవులు, చెరువులు, సహజ వనరుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ అంశాలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి సంపద పరిరక్షణకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జె. తిరుపతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్కే. నహీదా పర్వీన్ (బేగంపేట), ఎస్డి. రహమతుల్లా, ఎం. అమీర్ ద్దీన్, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎస్. మేఘరాజ్, టి. రామ్‌సింగ్, ఎ. మాధురి, పి. రంజిత, బయాలజిస్ట్ చంద్రకాంత్, పోతారం, పారుపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# గోపా మహబూబ్ నగర్ జిల్లా సన్నాహక సమావేశం ఘన విజయం

**మహబూబ్ నగర్ జూన్ 06 సూర్య న్యూస్ :–** గౌడ్ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో జిల్లా సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని గోపా మాజీ జిల్లా అధ్యక్షులు బాగన్న గౌడ్ (విశ్రాంత పోలీసు అధికారి), పీఆర్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ లు నిర్వహించిన ఈ సమావేశానికి 50 మంది సభ్యులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమానికి గోపా రాష్ట్ర కమిటీ తరపున ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, 1975 “ గోపా “ స్థాపన నుంచి నేటి వరకు సంస్థ చేపట్టిన సామాజిక, విద్యా, ఉద్యోగ సంబంధిత కార్యక్రమాలను వివరించారు. అలాగే భవిష్యత్తులో గౌడ్ సమాజ అభ్యున్నతి, యువత ప్రోత్సాహం, విద్యా అవకాశాల విస్తరణ, ఉద్యోగ మార్గదర్శక కార్యక్రమాలు మరియు సంఘటిత కార్యాచరణపై సంస్థ చేపట్టబోయే కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న గౌడ్ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్, ప్రముఖులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా సత్యనారాయణ గౌడ్, పబ్బ శశిధర్ గౌడ్, రాజయ్య గౌడ్, శ్రీధర్ గౌడ్, పురుషోత్తమ్ గౌడ్, నారాయణ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మోహన్ గౌడ్, తిరుపతయ్య గౌడ్ తదితరులు మాట్లాడారు. హాజరైన సభ్యులు మాట్లాడిన తర్వాత జిల్లా స్థాయిలో “గోపా “ కమిటీని త్వరలో ఏర్పాటు చేయాలని, సంస్థ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు విస్తరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. జిల్లా కమిటీ ఏర్పాటు విషయంలో అందరూ తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ సమ్మతి తెలిపారు.



# అనుమతి లేని అనాధ శరణాలయాల పై చట్టప్రకారం కఠినచర్యలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జూన్ 06 సూర్య న్యూస్ :–** అనుమతి లేని అనాధ శరణాలయాల పై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారిని శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం 0 నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఆశ్రయం కల్పిస్తున్న ప్రతి అనాధ శరణాలయం, స్వచ్ఛంద సంస్థ తప్పనిసరి గా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొంది ఉండవలెను అని, పిల్లలకు ఆశ్రమం కల్పిస్తూ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందనటువంటి అనాధ శరణాలయం స్వచ్ఛంద సంస్థలపై బాలల న్యాయ చట్టం 2015 సెక్షన్ 42 ప్రకారంగా ఒక సంవత్సరం జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతున్నది అని కావున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఏదైనా అనాధ శరణాలయం బాలలకు ఆశ్రయం కల్పిస్తూ ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయించుకోనట్లయితే వెంటనే సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ వారిని సంప్రదించి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందవలసిందిగా తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ వాళ్ళ సహాయంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రిజిస్ట్రేషన్ అయిన అన్ని స్వచ్ఛంద సంస్థలను అనాధ ఆశ్రయాలను పరిశీలన చేయడం జరుగుతున్నది అదే సమయంలో అనుమతులు లేకుండా నడిపిస్తున్న అనాధ ఆశ్రమాలను గుర్తిస్తూ వాటిపైన కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంపై మరిన్ని వివరాలు కొరకు బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ లేదా జిల్లా బాలల రక్షణ సంరక్షణ అధికారి ని సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 82478 14647, 8520043943. ఇట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

# మహిళల భద్రత బాలల రక్షణ పై అవగాహన

**ఇన్స్పెక్టర్ అర్జునయ్య**

**మహిళలపై జరిగే వివిధ రకాల హింసల పై అవగాహన**

**గుడ్ టచ్ -బాడ్ టచ్ పై వివరణ**

**అత్యవసర పరిస్థితుల్లో 100, 112, 1098, 1930 నెంబర్లకు ఫోన్ చేయాలి**

**మహిళలు బాలికల రక్షణ కోసం పోలీసులు కృషి**

**మహిళలు పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత**




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 6 సూర్య న్యూస్** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళల భద్రత, బాలల రక్షణపై అవగాహన కార్యక్రమం భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం భువనగిరి పోలీసులు నిర్వహించారు.యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, షీ టీమ్, భరోసా సెంటర్, సి డి ఈ డబ్ల్యూ సిబ్బంది సంయుక్తంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, షీ టీమ్ సిబ్బంది, భరోసా సెంటర్ సిబ్బంది, మహిళా మండలి సభ్యులు, అరోరా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, మహిళలకు మహిళల భద్రత, బాలల రక్షణకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా లింగ సమానత్వం, బాలల భద్రత, పితృస్వామ్య భావజాలం, మహిళల పట్ల వివక్ష, లింగ వివక్ష, లింగ పక్షపాతం, మహిళలు, పిల్లలపై జరిగే వివిధ రకాల హింస గురించి వివరించారు. అలాగే షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్ విధులు, వాటి సేవలు, మహిళలకు అందించే సహాయం, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, ఉద్యోగ ప్రదేశాల్లో వేధింపులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు టి షేప్ యాప్ వినియోగం గురించి సమగ్రంగా వివరించారు.సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 112, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్లకు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.మహిళలు, బాలికలు, విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా షీ టీమ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. సమాజంలో మహిళలు, పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చట్టాలపై అవగాహన పెంపొందించు కోవడం ద్వారా నేరాలను నివారించవచ్చని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ప్రజల భద్రత, మహిళల రక్షణ, బాలల సంక్షేమం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని అధికారులు తెలిపారు.

# ఓటమి గెలుపుకు తొలిమెట్టు






## మంత్రి వాకిటి శ్రీహరి

**విద్యార్థులు ఫోన్ లకు అలవాటు పడకుండా మైదానాలకు అలవాటు పడాలి మత్తు వదలి మైదానాలు చేరాలనే నినాదం తో ప్రభుత్వం ముందుకెళుతుంది**

**స్పోర్ట్స్ బ్యూరో జూన్ 06 సూర్య న్యూస్ :-** ఓటమి గెలుపుకు తొలిమెట్టని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి లో దాదాపు నెల పైగా సాగిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలకు తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేనా రెడ్డి,తో కలిసి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 24 నుండి జూన్ 7 వరకు జరిగిన ఈ సమ్మర్ క్యాంపు లో 600 మంది విద్యార్థులు పాల్గొనడం అభినశీదనీయమన్నారు. ప్రతీ సంవత్సరం వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. చిన్న చిన్న సమస్యలకు విద్యార్థులు మానసికంగా కుంగి పోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు క్రీడలు మాత్రమే మానసిక, శారీరక ధ్రుడత్వాన్ని కలగ జేస్తాయని తెలిపారు. ఓటమికి కుంగిపోకుండా మళ్ళీ ఎలా విజయం సాధించాలనే కసి విద్యార్థులకు పెరగాలన్నారు. విద్యార్థులు ఫోన్ లకు అలవాటు పడకుండా మైదానాలకు అలవాటు పడాలని హితబోధ చేశారు. మత్తు వదలి మైదానాలు చేరాలనే నినాదం తో ఈ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలియజేశారు. ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ ద్వారా రాష్ట్రంలో ఉన్న అన్నీ మైదానాలను అభివృద్ధి చేసి మంచి నైపుణ్యం ఉన్న కోచ్ లను నియమించనున్నట్లు తెలిపారు. ఈసారి క్రీడలకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించిందని స్పష్టం చేశారు. సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా దాదాపు 3 లక్షల మంది పిల్లలు గ్రామీణ,

మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి లో క్రీడలు ఆడారని పేర్కొన్నారు. ఇప్పుడు 3వ ఎడిషన్ లో 5 లక్షల క్రీడాకారులను పాల్గొనేలా చేయడమే ధ్యేయం గా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపు లో శిక్షణ పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలకు అనూహ్య స్పందన లభించిందని, నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానాలన్నీ క్రీడాకారులతో కళకళలాడాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, కోచులు పాల్గొన్నారు.

## కెమికల్ అండ్ ఫార్మ కంపెనీల పై ఎస్.జి.ఎఫ్ టీములు దాడులు

**పలుచోట నాటు సారా బట్టిలపై బట్టీలను ధ్వంసం, బెల్లం స్వాధీనం**



**సిటీ క్రైమ్ బ్యూరో జూన్ 06 సూర్య న్యూస్ :-** ఎస్.జి.ఎఫ్ బి టీం, సి టీం, డి టీములు శనివారం పలు ఫార్మా కంపెనీలు కెమికల్ కంపెనీలను పరిశీలించడం తోపాటు పలుచోట్ల నాటు సార పట్టిలను కూడా ధ్వంసం చేశారు. ఎస్.జి.ఎఫ్ డి పి కొత్తకోట ప్రాంతంలో ఇడ్లీగల్లా అమ్మకాలు జరుపుతున్న కళ్ళు దుకాణాన్ని సీజ్ చేసినట్లు సిఐ నాగరాజు తెలిపారు. ఎస్.జి.ఎఫ్ సి టీం మూడు ఫార్మా అండ్ కెమికల్ కంపెనీ కుకట్పల్లి ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఇదే ప్రాంతంలోని రెండు కెమికల్ అండ్ ఫార్మా కంపెనీలను ఎస్టిఎఫ్ సిటీ సీఐ వెంకటేశ్వర్ల టీం తనిఖీలు చేపట్టారు. నాగర్ కర్నూల్ ప్రాంతానికి హైదరాబాద్ నుంచి తరలిస్తున్న 90 కేజీల బెల్లం బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆటోను సీజ్ చేసినట్లు ఎస్ టి ఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు తెలిపారు. సూర్యాపేట హుజూర్నగర్ ప్రాంతాల్లో కొత్త తండా పై ఎస్ టి ఎఫ్ సి టీం సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి దాడి చేసి నాటు సారా పట్టిలను ధ్వంసం చేశారు.

## శిల్పారామంలో అలరించిన కర్ణాటక గాత్ర కచేరి, భరతనాట్య ప్రదర్శనలు





**మాదాపూర్ జూన్ 06 సూర్య న్యూస్ :-** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భగంగా శనివారం కర్ణాటక గాత్ర కచేరి, భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. లక్ష్మి సౌందర్య తన గాత్ర కచేరి లో అన్నమయ్య, తాగరాజా సంకీర్తనలు, కృతులు, భజన్స్ ఆలపించి మంత్ర ముగ్దులను చేసారు. మీనాక్షి శిష్య బృందం " సద్గురు సమీరం" కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మహేశ్వరి మహాకాళి, అయిగిరినందిని , శ్రీనివాస కళ్యాణం, అఖిలాండేశ్వరి, అన్నమాచార్య కీర్తనలు, అమ్మ ఆనందదాయని, పరులన్నమాట, ముద్దుగారే యశోద మొదలైన అంశాలకి కళాకారులూ హారిక, జాహ్నవి, మనస్విని, ధరణి, జోషి, కళ్యాణి, లక్ష్మి, సంజన, హేమిత, కల్పనా, రమాదేవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## గచ్చిబౌలిలో ఘనంగా ముగిసిన యోనెక్స్-సన్‌రైజ్ సబ్ జూనియర్ ర్యాంకింగ్ టోర్నీ



**స్పోర్ట్స్ బ్యూరో జూన్ 06 సూర్య న్యూస్ :-** గచ్చిబౌలి లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా మే 29 నుంచి నిర్వహించిన యోనెక్స్-సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ (అండర్-15, అండర్-17) ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి 3,600 మందికి పైగా యువ షట్లర్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వారం రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో భవిష్యత్ స్టార్ షట్లర్లు తమ నైపుణ్యాన్ని చాటుకుంటూ ప్రేక్షకులను అలరించారు. అండర్-15 బాలుర సింగిల్స్‌లో ఉత్తరాఖండ్‌కు చెందిన ఆదిత్య సింగ్ నేగి ఛాంపియన్‌గా నిలవగా, బాలికల సింగిల్స్‌లో రాజస్థాన్‌కు చెందిన అన్వి రాథోర్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. తెలంగాణకు చెందిన హంసిని రన్నరప్‌గా నిలిచి ప్రశంసలు అందుకుంది. అండర్-17 బాలికల సింగిల్స్ విభాగంలో అవని విజేతగా నిలిచింది. బాలుర డబుల్స్‌లో తమిళనాడుకు చెందిన తాబిన్ అనుఫ్ అహ్మద్ ఎం.ఎఫ్ తెలంగాణకు చెందిన శ్రీచేతన్ శౌర్య శామల జోడీ అద్భుత ఆటతీరుతో విజేతలుగా నిలిచింది. బాలికల డబుల్స్‌లో కేరళకు చెందిన అలెక్సియా ఎల్సా అలెగ్జాండర్, తమిళనాడుకు చెందిన జయ సప్తశ్రీ ఎం జోడీ టైటిల్‌ను సొంతం చేసుకుంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మిజోరంకు చెందిన లియాన్‌సాంగ్పుయా, నాగాలాండ్‌కు చెందిన కిమ్‌కిమ్ ఖోంగ్‌సై జోడీ ఛాంపియన్‌గా అవతరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి,, తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత బ్యాడ్మింటన్ అభివృద్ధిలో జాతీయ ప్రధాన కోచ్ డా. పుల్లెల గోపీచంద్ పాత్ర అపూర్వమని కొనియాడారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ వేదిక వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దడంలో ఆయన చేస్తున్న కృషి దేశ క్రీడారంగానికి అమూల్యమైనదని పేర్కొన్నారు. ప్రపంచస్థాయి షట్లర్లను తయారు చేసి భారత ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన గోపీచంద్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. విజేతలు, రన్నరప్ క్రీడాకారులను అభినందించిన వి చాముండేశ్వరి నాథ్ యువ క్రీడాకారుల విజయాల్లో కోచ్‌లు, తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కఠోర సాధనతో ముందుకు సాగుతున్న యువ షట్లర్లు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ యు.వి.ఎన్. బాబు బాయ్, కన్వీనర్ ఉమర్ రషీద్, బ్యాట్ ఉపాధ్యక్షులు వి.చాముండేశ్వరి నాథ్, బ్యాట్ సలహాదారు కొసరాజు లక్ష్మణ్, కోశాధికారి కె.వంశీధర్, బ్యాట్ సభ్యులు శ్రీనివాసరావు, మీడియా కోఆర్డినేటర్ రమణా రెడ్డి, స్పాన్సర్ రాజిరెడ్డి, గ్లోబల్ సొల్యూషన్స్ ప్రతినిధి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ జూన్ 06 సూర్య న్యూస్ :-** గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలాజీ లేఅవుట్ నందు శ్రీ భీమేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమేశ్వర స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు చల్లని దీవెనలు ఆయురారోగ్యాలతో కూడిన జీవితాన్ని ప్రజలందరికీ ప్రసాదించాలని ఆకాంక్షించాలి, అదేవిధంగా భీమేశ్వర స్వామి వార్షికోత్సవాలు ఇంత ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అంజన్న, శ్రీనివాస్, వెంకట్ కుమార్, వేణు, బాలాజీ, రామక్రిష్ణ, చైతన్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# రూ.1.30 లక్షల డ్రగ్స్ పట్టివేత

**ఎం డి ఎం ఏ ఎల్ ఎస్ డి బ్లాక్ పట్టివేత**





**సిటీ క్రైమ్ బ్యూరో జూన్ 06 సూర్య న్యూస్ :-** రంగారెడ్డి కొండాపూర్ ప్రాంతంలోని ప్రేమ్ నగర్ బ్లాక్ బి ఆఫీస్ పెట్ ప్రాంతంలో డ్రగ్ సమ్ముతున్నారని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ డి టీం సీఐ నాగరాజు సిబ్బంది కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో 6.5 గ్రాముల ఎండిఎంఎ, 7 ఎల్ ఎస్ డి బ్లాస్ట్ లను స్వాధీనం చేసుకున్నారు. స్కూటీపై కాకినాడకు చెందిన మద్దూరి మణికంఠ భాస్కర్ (21) అనే వ్యక్తి డ్రగ్స్ అమ్మకాలు జరుపుతుండగా పట్టుకున్నారు. డ్రగ్స్ తో పాటు స్కూటీని అతని సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న డ్రగ్స్ విలువ రూ. 1.30 లక్షలగా ఉంటుందని అంచనా వేశారు. పట్టుబడిన నిందితుడు రాపిడో నడుపుతూ ఉంటాడు. ఈ ముసుగులో అవసరం ఉన్న వ్యక్తులకు డ్రగ్స్ అమ్మకాలు జరుగుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. నిందితున్ని, డ్రగ్స్ను కొండాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ నాగరాజు తెలిపారు.

EDITED, PUBLISHED AND OWNED BY N.MAHESHWAR REDDY PUBLISHED AT D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYD - 500054, TELANGANA. PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYDERABAD -500 054. RNI TELTEL 2024/90138, CONTACT NO: 8985586689, EMAIL: suryavelugutelanganadesk@gmail.com, Web SITE: www.suryavelugu.com